# <u>3.12.2018న మంత్రి గారు ఏయుఏబి తో జరిగిన చర్చలలో ఇచ్చిన హామీలపై తీసుకుంటున్న చర్యలు</u>

## పెన్షన్ కు సంబంధించిన డిమాండ్స్ పై డి ఓ టి 27.12.2018న ఇచ్చిన జవాబు

1. <u>బి ఎస్ ఎన్ ఎల్ రిటైరీస్ కు 1.1.2017 నుండి పెన్షన్ రివిజన్</u>

సర్వీసులో వున్న ఉద్యోగులకు థర్డ్ పి ఆర్ సి అమలు చేయకుండా డిఓటి మరియు బిఎస్ఎన్ఎల్ కంబైన్డ్ సర్వీసు పై పెన్షన్ పొందుతున్న వారి పెన్షన్ రివిజన్ కు థర్డ్ పి ఆర్ సి అమలు చేయొచ్చునా అని డిఓటి , పెన్షన్ డిపార్ట్మెంట్ ( డిపార్ట్మెంట్ ఆఫ్ పెన్షన్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్) ను అడిగింది. పెన్షన్ డిపార్ట్మెంట్ అందుకు జవాబుగా ఐడిఏ పే స్కేల్ ప్రకారం జీతం తీసుకుంటున్న వారి పెన్షన్ ను ఏ విధముగా రివైజ్ చేస్తున్నారో తెలియజేయమని డిఓటి ని ఇందుకు డి ఓ టి 27.11.2018న జవాబు ఇచ్చింది. ఈ జవాబు ను పరిశీలించి పెన్షన్ డిపార్ట్మెంటు డిఓటి కి తన అభిప్రాయాన్ని తెలియజేయాల్సి వుంది.

2. <u>ప్రభుత్వ రూల్స్ ప్రకారం పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లింపుకు బి ఎస్ ఎన్ ఎల్ ను అనుమతించాలి:</u>

ప్రభుత్వ రూల్స్ ప్రకారం (అంటే పే స్కేలు మ్యాగ్జిమమ్ పై కాకుండా ఉద్యోగి వాస్తవ బేసిక్ పే పై లెక్కించి పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లింపుకు ప్రభుత్వ శాఖలను అనుమతించినట్లే బిఎస్ఎన్ఎల్ ను అనుమతించటం) పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లింపు కు బిఎస్ఎన్ఎల్ ను అనుమతించే విషయమై డిఓటి 30.11.2018న డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండీచర్ (ఆర్థిక మంత్రిత్వ శాఖ) కి రాసింది. దీనికి జవాబుగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండీచర్ , డి ఓ టి ని 19.12.2018న కొన్ని వివరణలు అడిగింది. దీనిపై బిఎస్ఎన్ఎల్ తో సంప్రదించి జవాబు ఇచ్చే పనిలో డి ఓ టి వున్నది.

**వేతన సవరణ, 4 జి స్పెక్ట్రమ్ కేటాయింపు, సెకండ్ పి ఆర్ సి లో వదిలి వేయబడిన సమస్యలు పై 7.1.2019న డిఓటి ఇచ్చిన జవాబు**

**1. వేతన సవరణ పై**

<u>ఎఫ్టిక్యూటివ్స్ వేతన సవరణ</u>

బి ఎస్ ఎన్ ఎల్ కు నష్టాలొస్తున్నందున ఎఫోర్డబిలిటీ రూల్ నుండి మినహాయింపు నిచ్చేందుకు కేబినెట్ అంగీకరిస్తేనే వేతన సవరణ సాధ్యమవుతుందని ఇందు కోసం వేతన సవరణ వలన బి ఎస్ ఎన్ ఎల్ పై అదనముగా ఎంత భారం పడుతుంది , ఆ భారాన్ని మోయగాలిగేందుకు తగిన వనరులు , ఆదాయం మరింత పెరిగే అవకాశం

వీటిపై  బి ఎస్ ఎన్ ఎల్ పంపిన వివరాలను పరిశీలించిన అనంతరం డిఓటి తిరిగి బిఎస్ ఎన్ఎల్ కు ఫైలును పంపించింది. దీనిపై బి ఎస్ ఎన్ ఎల్ తన కామెంట్సు ను పంపించింది. కానీ డిఓటి ఫైనాన్సు దీనిని పరిశీలించి మరి కొన్ని వివరణలు అడిగింది. ఈ వివరణలను బిఎస్ఎన్ఎల్ పంపినప్పటికి డిఓటి సంతృప్తి చెందలేదు. 4 జి సర్వీసులు ప్రారంబించటానికి అనుమతిస్తే ఇంత ఆదాయం పెరుగుతుందని బిఎస్ఎన్ఎల్ ఇచ్చిన లెక్కలు నిర్దిష్టముగా లేవని, మరింత నిర్దిష్టమయిన ప్రతిపాదనలను పంపించాలని బిఎస్ఎన్ఎల్ ను డిఓటి 19.12.2018న కోరింది.

<u>నాన్ ఎగ్జిక్యూటివ్సు వేతన సవరణ</u>

నాన్ ఎగ్జిక్యూటివ్సు వేతన సవరణ పై డి పి ఈ 24.11.2017న ఇచ్చిన గైడ్ లైన్సు ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థలు ఎఫ్ఫోర్డబిలిటీని, ఆర్థిక మనుగడని దృష్టిలో వుంచుకుని వేతన సవరణ ఒప్పందం చేసి తమ అడ్మినిస్ట్రేటివ్ మంత్రిత్వ శాఖ ఆమోదానికి పంపించవచ్చు. ఈ గైడ్ లైన్స్ ను బి ఎస్ ఎన్ ఎల్ కు 27.4.2018న డిఓటి పంపించింది. దీని ప్రకారం నాన్ ఎగ్జిక్యూటివ్సు వేతన సవరణ చేయటం ఇప్పుడు బిఎస్ఎన్ఎల్ కి సంబంధించిన పని. ( *ఈ జవాబు ప్రకారం వేతన సవరణ చేయొచ్చుననే అర్థం వస్తున్న ది. కానీ అది ఎఫోర్డబిలిటీ (చెల్లించగల సామర్ధ్యమ్) కి లోబడేనని గమనించాలి).*

### 2. బిఎస్ఎస్ఎల్ మేనేజిమెంటు ప్రతిపాదనలకి అనుగుణముగా 4 జి స్పెక్ట్రమ్ కేటాయింపు

మొత్తం రు. 25697 కోట్ల ఖర్చు తో ప్రభుత్వ మద్దతుతో 4 జి సర్వీసులను అందించేందుకు బి ఎస్ ఎన్ ఎల్ మేనేజిమెంటు ఒక డీటెయిల్డ్ ప్రాజక్ట్  రిపోర్ట్ (డి పి ఆర్) ను డిఓటి కి పంపించింది. ఇందులో రు.6652.98 కోట్లను అప్ ఫ్రంట్ (మొత్తం వాయిదాలలో మొదటి సారి చెల్లించే పెద్ద మొత్తం ) పేమెంటుగా ప్రభుత్వము చెల్లించాలని , ఈ మొత్తాన్ని ప్రభుత్వము బి ఎస్ ఎన్ ఎల్ లో పెట్టిన ఈక్విటీ గా చూపించాలని , మిగతాది ఇన్స్టాల్మెంట్స్ లో చెల్లిస్తామని, ఈ ఇంస్టాల్మెంట్స్ చెల్లింపు ను అనుమతించేందుకు  అవసరమయిన ఎఫ్ బి జి (ఫైనాన్సియల్ బ్యాంక్ గ్యారంటీ) ని రద్దు చేయాలని బిఎస్ ఎన్ఎల్ కోరింది. టెలికాం రంగం లో మనుగడ కొనసాగించటానికి క్రియాశీలముగా వుండటానికి బిఎస్ఎన్ఎల్ కు 4 జి స్పెక్ట్రమ్ అవసరమని డిఓటి అభిప్రాయపడుతున్నది. కానీ ఇంత పెద్ద మొత్తాన్ని 2009-10 నుండి నష్టాలలో వున్న బిఎస్ఎన్ఎల్ తానుగా భరించలేదు.  ఈ ఐటం (బిఎస్ ఎన్ఎల్ కు 4 జి స్పెక్ట్రమ్ కేటాయింపు) బి ఎస్ ఎన్ ఎల్ పునరుద్ధరణ పై ఐఐఎం అహ్మదాబాద్ జనవరి ఆఖరులోగా ఇచ్చే రిపోర్టులో కూడా వుంటుంది. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండీచర్ ఈ విషయం లో ఇచ్చిన సూచన ప్రకారం  ఈ విషయం లో ఒక నోట్  తయారు చేసి డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్ (డి సి సి-- టెలికాం కమిషన్ కు మోడి గారి ప్రభుత్వము పెట్టిన కొత్త పేరు)  పరిశీలనకు పంపించటం జరిగింది. నీతి ఆయోగ్ లేవనెత్తిన

ప్రశ్నలకు డబ్ల్యూ పి సి (ఇది డిఓటి లో ఒక విభాగం) ఇచ్చిన జవాబు లతో ఫైలును డి సి సి నోట్ అప్రూవల్ కోసం పంపించటం జరిగింది.

### 3. సెకండ్ పి ఆర్ సి లో వదిలి వేయబడిన సమస్యలు

బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు 14.7.2016న బి ఎస్ ఎన్ ఎల్ డైరెక్ట్ రిక్రూటెడ్ ఉద్యోగులకు ఒక సూపర్ యాన్యువేషన్ పెన్షన్ స్కీము ను తయారు చేసి డిఓటి ఆ మోదానికి పంపించింది. ఉద్యోగి పే ప్లస్ డి ఏ లో 3 శాతాన్ని బి ఎస్ ఎన్ ఎల్ మేనేజిమెంటు చెల్లించేందుకు అంగీకరించింది. ఈ పెన్షన్ నిధిని మేనేజి చేసేందుకు ఒక ట్రస్ట్ ను మేనేజిమెంటు ప్రతిపాదించింది. ఈ స్కీము ప్రారంభానికి ముందే అవసరమయిన వివ్ధ చట్టబద్ధమయిన సంస్థాలనుండి అనుమతులను, మరియు ఆదాయపు పన్ను శాఖ అనుమతిని బి ఎస్ ఎన్ ఎల్ పొందాలి. ఈ స్కీము ను బి ఎస్ ఎన్ ఎల్ బోర్డు ఆమోదించిన తేదీ నుండి దీని అమలు ప్రారంభమవుతుంది. డి ఓ టి ఈ స్కీమును 29.9.2016న ఆమోదించింది. కాబట్టి ఈ స్కీము విషయం లో ఇక డి ఓ టి ప్రమేయం వుండదు.

(గమనిక: ఈ 3 శాతం కాక మరో మూడు శాతాన్ని మార్చి 2019 ఆఖరులోగా , ఆ తరువాత మరో 4 శాతాన్ని బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు ఈ పెన్షన్ ఫండ్ కు కంట్రీబ్యుట్ చేస్తుందని 2.12.2018 న జరిగిన సమావేశం లో బిఎస్ఎన్ఎల్ సిఎండి గారు అన్నారు. అయితే దీని మినిట్సును ఇంకా ఇవ్వలేదు. కాబట్టి ఈ మినిట్సును ఇవ్వాలని ఏయుఏబి సిఎండి గారికి లెటరు రాసింది.)